DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, సెప్టెంబర్ 02 2025

# ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ విద్యార్థుల భిక్షాటన..

- పేద విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం...
- 8000 కోట్లు పైచిలుక ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి. ఎస్ఎఫ్ఐ..
- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మాదాస్ అఖిల్.




3 లో

# కార్తీక జన సందడి



- **భారీగా పెరిగిన భక్తులు**
- **శివ నామస్మరణతో మార్మోగిన ఆలయం**

**కాటారం నవంబర్ 01:(డి డి 9)**

శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం శని వారం సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. తెలంగాణ లోని వివిధ జిల్లాలు, ఇతర రాష్ట్రల నుంచి అనేక మంది భక్తులు వచ్చారు. తెల్లవారు జామునుంచే భక్తులు త్రివేణి సంగమం గోదావరి తీరం లో భక్తులు స్నానలు చేసి మహిళలు ప్రత్యేక దీపాలు వదిలి. సైకత లింగలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం లో శని, కాలసర్పదోష నివారణ పూజలు చేశారు. కాళేశ్వర, ముక్తేశ్వర స్వామి వారికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు శుభనంద దేవి (పార్వతి (అమ్మవారు) ఆలయం లో కుంకుమ అర్చన పూజలు భక్తులకు చేశారు. కార్తీక మాసం గురించి అర్చకులు భక్తులకు శివ కళ్యాణం మండపం వద్ద భక్తులకు వివరించారు. ఆలయంలో ని తులసీ, మారేడు చెట్టుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, లక్షవొత్తులు, కార్తీక దీపాలు వెలిగించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అర్చకులకు కార్తీక దీపం దానాలు ఇచ్చారు.వివిధ పూజల ద్వారా 3.30 లక్షల ఆదాయం వచ్చినట్టు తెలిపారు.



2 లో

# గిరిజన విద్యార్థులకు కంప్యూటర్ నైపుణ్యాలు పెంపొందించాలి

- **ఐటీడీఏ డిడి అశోక్**

**భద్రాచలం, నవంబర్ 01 (డిడి9 వార్త)**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థినీ విద్యార్థులకు పాఠాలతో పాటు కంప్యూటర్‌లో పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంపొందించేందుకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఐటీడీఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ ఆదేశించారు. శనివారం నాడు ఐటీడీఏ పీఎంఆర్సీ భవనంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు 'మైండ్స్ స్పార్క్' ప్రోగ్రాంలో భాగంగా పీజీహెచ్ఎంలకు ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ శిబిరంలో ఖమ్మం డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని ప్రాజెక్టు లీడ్ మైండ్స్ స్పార్క్ బృందం కోఆర్డినేటర్లు ఉమా మహేష్, భీమ్రావు సారధ్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఆన్‌లైన్ చదువులు, ఇంటర్నెట్ బోధన పెరిగే అవకాశం ఉన్నందున, అలాగే గిరిజన విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడమే లక్ష్యంగా కంప్యూటర్ థింకింగ్ నైపుణ్యాలను పెంపొందించి, వారికి కెరియర్ పరంగా మార్గదర్శకత్వం అందించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఇక్కడ శిక్షణ తీసుకున్న ప్రతి అంశాన్ని వార్డెన్లు, ఉపాధ్యాయుల ద్వారా మూడో తరగతి నుండి తప్పనిసరిగా పూర్తిస్థాయిలో విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. బోధించే సబ్జెక్టులతో పాటు ప్రతి రోజు ఒక గంట కంప్యూటర్‌కు సంబంధించిన క్లాసులు తప్పక నిర్వహించాలని, దీనికి ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు టీచర్లు ప్రత్యేక బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓలు రమేష్, రాములు, జీసీడీఓ అలివేలు మంగతాయారు, పర్యవేక్షకురాలు ప్రమీల భాయ్ మరియు ఐసీటీ ఇన్స్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# కార్తీక జన సందడి



















# ప్రభుత్వానిది కంటితుడుపు చర్యలేనా ?

- **ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్ (డీడీ9,వార్త)**



రైతులను కష్టకాలంలో ఆదుకోవాలనీ, వరి పంటకు 25000, పత్తి పంటకు 50,000నష్టపరిహారం చెల్లించాలనీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం హుజురాబాద్ నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించారు. మొంథా తుఫాన్ కారణంగా రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు . అకాల వర్షం అన్నదాతలను ఆగం చేస్తుంటే,కన్నీళ్లు తూడువాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు కంటి తుడుపు చర్యలుగా నష్టపరిహారం అనడం రైతులపై ముఖ్యమంత్రికి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు. హుజరాబాద్ నియోజకవర్గంలో నే 30 వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనాలు ఉన్నాయని అన్నారు అధికారులు ప్రభుత్వానికి మాత్రం నియోజకవర్గంలో 825 ఎకరాలు మాత్రమే పంట నష్టం జరిగిందని నివేదికలు అందించడం దారుణమన్నారు. తుఫాను ప్రభావానికి హుజరాబాద్ నియోజకవర్గం లో 30 వేలకు పైగా ఎకరాల్లో వరి పత్తి పంట నష్టం జరిగిందన్నారు. గ్రామాల్లో పరిశీలనకు వెళ్తే అన్నదాతలు రోదిస్తున్న తీరు చూసి ఎమ్మెల్యే కలత చెంది ఓదార్చారు. ప్రభుత్వం నియోజకవర్గంలోని పలు మండలాల్లో జరిగిన పంట నష్టంపై క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులైన రైతులందరికీ నష్ట పరిహారం అందించే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుఫాను కారణంగా రైతులకు జరిగిన నష్టాన్ని నష్ట నివారణ కింద ప్రతి రైతుకు ఎకరాకు వరి పంటకు 25000, పత్తి పంటకు 50,000 నష్ట పరిహారం ప్రకటించాలని హుజరాబాద్ ఎమ్మెల్యేగా రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు హుజరాబాద్ నియోజకవర్గంలోని వ్యవసాయ శాఖ అధికారులు నామమాత్రంగా నివేదికలు తయారు చేయకుండా క్షేత్రస్థాయిలో పంట నష్టం జరిగిన ప్రతి గ్రామంలో క్షేత్ర పరిశీలన జరిపి వాస్తవ నివేదికలు ఉన్నతాధికారులకు ప్రభుత్వాలకు నివేదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయదారులతోపాటు రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు ఎడవెల్లి కొండల్ రెడ్డి , బండి రమేష్, కొలిపాక శ్రీనివాస్, గందే శ్రీనివాస్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం సర్వే

**వాజేడు, నవంబర్ 1 (డీడీ9 వార్త):** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చెరుకూరు, చింతూరు, పేరూరు, ధర్మవరం, అయ్యవారిపేట గ్రామ పంచాయతీల్లో నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడానికి శనివారం సర్వే నిర్వహించారు. ఈ సర్వేను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ములుగు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ నేతృత్వంలో, విద్యుత్ శాఖ ఏఈ హర్షత్ హామద్ సమక్షంలో చేపట్టారు. ప్రజలు విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలకు కొత్త లైన్ ఏర్పాటు చేయడానికి భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు నిధుల నుండి మంజూరు చేసినట్లు విక్రాంత్ తెలిపారు. ఈ ఐదు పంచాయతీలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్కే కాజావలి, నల్లగాసి రమేష్ యాదవ్, కురసం కృష్ణమూర్తి, కోరం పగిడయ్య, గొబ్బూరి రఘుపతి, తుమ్మ ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# వాజేడు మండలంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం





- **బొమ్మనపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహణ**

**వాజేడు నవంబర్ 1 (డీడీ9 వార్త):** ములుగు జిల్లా వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొమ్మనపల్లి గ్రామంలో ఈరోజు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు (ఏఎన్సి) పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో ఫీవర్ సర్వే చేయగా, ఒకరికి (ఆర్‌డీటీ )పరీక్ష చేసి నెగటివ్‌గా తేలింది. అంగన్వాడీ సెంటర్‌లో టీకా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తద్వారా పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం యొక్క అవసరం, "చేతులు శుభ్రంగా కడిగే పద్ధతి " గురించి అవగాహన కల్పించారు. రక్తహీనతతో బాధపడుతున్న రోగిని సందర్శించి జాగ్రత్తలు వివరించారు. అదనంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు. మొత్తం 45 మందికి వైద్య సేవలు అందించగా,ఏఎన్సి-4, పీఎన్సీ 1, పిల్లలు-40, ఫీవర్ కేసు-1 (ఆర్‌డీటీ -నెగటివ్) గా నమోదు అయ్యాయి.ఈ కార్యక్రమాన్ని ఎంఓ డాక్టర్ మహేందర్, హెచ్వీ వెంకటరమణమ్మ , ఏఎన్ఎమ్ కన్యాకుమారి,ఆశా వర్కర్ మనసా ఆధ్వర్యంలో నిర్వహించారు.






# ప్రభుత్వ విధానాలను నిరసిస్తూవిద్యార్థుల భిక్షాటన..

- పేద విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం...
- 8000 కోట్లు పైచిలుక ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి. ఎస్ఎఫ్ఐ..
- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మాదాస్ అఖిల్.

**పినపాక నియోజకవర్గం ప్రతినిధి. నవంబర్ 1 డి డి 9 వార్త**




ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మణుగూరు లో రాష్ట్ర ప్రభుత్వా విధానాలను నిరసిస్తూ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మాదాస్ అఖిల్ మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నటువంటి కాలేజీలలో 8 వేల కోట్లకు పైగా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులను కాలేజీ యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన కనీసం విద్యార్థుల సమస్యలపై స్పందించే అవకాశం లేదా? ఇలాంటి పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నాం అని అన్నారు. మా ఫీజులు మాకు చెల్లించండి అని విద్యార్థులు 31వ తారీకు బంద్ నిర్వహించగా విద్యాసంస్థలపై విజిలెన్స్ దాడులు చేస్తామని బెదిరించటం దుర్మార్గపు చర్య అని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్నా ఉమ్మడి ఖమ్మంలో జిల్లాలో కనీసం విద్యార్థుల సమస్యలు తీర్చేందుకు ఆలోచన కూడా చేయట్లేదు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు అని మాదాస్ అఖిల్ అన్నారు. తక్షణమే స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు. లేనియెడల ఎమ్మెల్యే ఇళ్లను మంత్రుల ఇళ్ళను ముట్టడిస్తామని అలాగే ఐ టి డి ఎ పిఓ కార్యాలయం కలెక్టర్ కార్యాలయం లను ముట్టడి చెయ్యటానికి సిద్ధపడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి పెండింగ్ ఫీజు స్కాలర్షిప్స్ రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఫీజులను డిమాండ్ చేస్తూ వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి

- -న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్

**తిరుమలాయపాలెం నవంబర్ 01 (డి డి 9 వార్త )**




తిరుమలాయపాలెం మండల పరిధిలోని అమరవీరుల వర్థంతి బచ్చోడు గట్టిగండ్ల వెంకన్న స్థూపం వద్ద నివాళులు అర్పించటం జరిగింది ఈ సందర్భంగా మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ భూమి భుక్తి పేద ప్రజల విముక్తి కోసం పోరాడి అమరులైన అమరవీరులు అజేయులు ని వారి త్యాగం వృధా కాదని దోపిడీ పాలకవర్గాలు పేద ప్రజల కోసం పోరాడుతున్న నాయకులను బూటకపు ఎనకుంటల్లో హతమార్చినంత మాత్రాన విప్లవం అంతం కాదని దేశంలో దోపిడీ ఉన్నంతవరకు ప్రజా పోరాటాలు వర్ధిల్లుతాయని వారు అన్నారు. ప్రజా పోరాటాలను పాలకులు అనిచి వేయాలని కుట్ర చేసినప్పుడు ప్రజలు సాయుధ తిరుగుబాటు దారి ఎంచుకోక తప్పదని వారు అన్నారు వేలాది వీరులను ప్రభుత్వాలు బూటకపు ఎన్కౌంటర్లో హత్య చేసినంత మాత్రాన విప్లవోద్యమం పురోగమించటం తథ్యం అన్నారు నేడు బిజెపి మతత్వ ప్రభుత్వం ప్రజాస్వామ్యకు హక్కులను ప్రశ్నించే గొంతుకను పోరాడే ఉద్యమాలను ఉక్కు పాదంతో ఆనిషి వేస్తుందని కావున పేద ప్రజలు ఒకే ఏజెండా మీదకి రావలసిన అవసరం ఉందని విప్లవకారులు అమరవీరుల ఆశయ లక్ష్యం కోసం ఒకే వేదిక మీదికి రావలసిన అవసరం నేటి పరిస్థితులు తెలియజేస్తున్నాయని వారు పేద ప్రజల రాజ్యమే లక్ష్యంగా విప్లవకారులు ఐక్యం కావలసిన అవశ్యకత నేడు ఉందని అమరవీరుల ఆశయ సాధన కోసం మనమందరం కంకణ బద్ధులమై ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అలా ఉద్యమించినప్పుడే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి గ్రామ కార్యదర్శి ఆడెపు నగేష్,కోటయ్య,వంగూరు రవి రాంబాబు, వీరయ్య, లెనిన్ బద్రి తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షా ల కారణంగా పంటల నష్టం నివారించేందుకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి,నవంబర్ 01(డిడి9 వార్త) :**



ఇటీవలే అధిక వర్షాల నేపథ్యంలో ఉద్యాన పంటలలో ప్రస్తుతం జిల్లాలో చోటు చేసుకుంటున్న అధిక వర్షాల కారణంగా పంటల నష్టం నివారించేందుకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. ముఖ్యంగా ఉద్యాన పంటలు — కూరగాయలు, పూల పంటలు, మామిడి, అరటి, పనస, చింత, మిరప, టమోటా వంటి పంటల రైతులు ఈ క్రింది సూచనలను పాటించాలన్నారు.

**సాధారణ సూచనలు:**

1. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా వెంటనే కాలువలు ఏర్పరచి నీరు వెలుపలికి వెళ్లేలా చూడాలి.
2. వర్షపు నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాల్లో తాత్కాలిక డ్రైనేజీ ఏర్పాట్లు చేయాలి.
3. వర్షం తగ్గిన తర్వాత తడి నేలపై యంత్రసామగ్రిని ఉపయోగించడం నివారించాలి.
4. ఆకులు తడిగా ఉన్నప్పుడు ఎరువులు లేదా పురుగుమందులు పిచికారీ చేయరాదు.

**పంటల వారీ సూచనలు:**

అరటి పంట: మొక్కలు వాలిపోకుండా మద్దతులు (స్టాకింగ్) ఇవ్వాలి. నీరు నిల్వ ఉండకుండా చూడాలి. మామిడి పంట: వర్షం ఆగిన వెంటనే పండ్ల కుళ్లను నివారించేందుకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ (3 గ్రా/లీ) పిచికారీ చేయాలి. టమోటా, మిరప, వంకాయ: నీరు నిల్వ ఉండకపోవాలి. ఫంగల్ వ్యాధులు కనిపిస్తే మాన్కోజెబ్ లేదా కాపర్ ఆధారిత మందులు పిచికారీ చేయాలి. పూల పంటలు: పువ్వులు కుళ్లకుండా నీటి పారుదల వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. కొబ్బరి, పపయ: గాలి వేగం ఎక్కువగా ఉన్నప్పుడు మొక్కల చుట్టూ నేల దృఢంగా చేయాలి, వాలకుండా చూడాలి.

**అత్యవసర సూచనలు:**

పంట నష్టాన్ని గమనించిన రైతులు వెంటనే స్థానిక వ్యవసాయ అధికారి / ఉద్యాన శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి. వర్షాల తరువాత పంటలు పునరుద్ధరణకు సంబంధించిన సూచనలు జిల్లా ఉద్యాన శాఖ ద్వారా అందించబడతాయి. రైతులు పంటలను రక్షించుకోవటానికి శాఖల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, సహజ విపత్తు వల్ల కలిగే నష్టాన్ని తగ్గించేందుకు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కూరగాయలు: , టమాట, వంకాయ, ఉల్లి, మిరప, బెండ, తీగ జాతి కూరగాయలలో తీసుకోవలసిన చర్యలు పొలంలో నిలిచిన నీటిని తీసివేయాలి. పంట మీద 13045 @ 5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. మొక్కలకు మట్టిని ఎగదోయాలి, నిటారుగా పెరిగే మొక్కలకు ఊతమివ్వాలి. 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు యూరియా ద్రావణం @ 10 గ్రా /లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి, చనిపోయిన మొక్కలను తీసివేసి ఆ ప్రదేశంలో మల్లి విత్తుట లేదా నారు నాటుట చేపట్టాలి. కలుపు నివారణకు అంతర కృషి చర్యలు చేపట్టాలి. 191919 @ 5 గ్రా లీటరు నీటికి చొప్పున పిచికారీ చేయాలి తరువాత సూక్ష్మపోషక మిశ్రమం @ 2.5 గ్రా లీటరు నీటికి చొప్పున పిచికారీ చేయాలి, మిరపలో 10 గ్రా యూరియా + 10 గ్రా చక్కర ఒక లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి. మొక్కలు ఎక్కువ కాలం నీటిలో మునిగినట్లైతే మెగ్నిషియం సల్ఫేట్ 5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి, ఇనుము ధాతువు లోపం కనిపించినట్లైతే 50 గ్రా అన్నభేది + 10 గ్రా నిమ్మఉప్పు 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పంట పై పిచికారీ చేయాలి. ఆకు మచ్చ, బూడిద బూజు తెగుళ్ల నివారణకు కార్బన్డజిమ్ + మాంకోజెబ్ 2.5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి. కాయ తొలుచు పురుగుల నివారణ కోసం నోవాల్యూరాన్ 0.75 ml లీటరు నీటికి చొప్పున లేదా థయోధికార్బ్ 1 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. బాక్టీరియా ఆకు మచ్చ తెగులు , కోనోఫోరా ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రా + ప్లాంటమైసిన్ 1 గ్రా 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి., కాయ కుళ్ళు, పక్షి కన్ను తెగులు నివారణకు ప్రొపికోనజోల్ 1 ml లీటరు నీటికి లేదా డైఫెంకోనజోల్ 0.5 ml లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి.

**బంతి:,**

**నారు దశలో :**

కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా/లీ (లేదా) కార్బెండజిమ్ - 2 గ్రా/లీటర్ లేదా క్యాప్టాన్ @ 2 గ్రా స్ప్రే (లేదా) మొక్క మొదలులో పోయాలి. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.